సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, జనవరి 31 : సీపీఎం, సీఐటీయూ సంస్థలు అనునిత్యం కార్మికుల పక్షపాతిగా మెలగడం అభినందనీయమైనదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సీఐటీయూ క్యాలెండర్‌ను సీపీఎం, సీఐటీయూ నాయకులతో కలిసి మాజీ మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ఆంజనేయులు, మండ్ల బాలస్వామి,కురుమయ్య, సునీత, గట్టయ్య, బాలరాజు, నాయకులు రాములు, గోపాల్ యాదవ్, జోహెబ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

● మహిళాశిశు సంక్షేమశాఖ రీజినల్ డైరెక్టర్ మోతి

పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న రీజినల్ డైరెక్టర్ మోతి

ఇటిక్యాల, జనవరి 31: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని మహిళాశిశు సంక్షేమశాఖ రీజినల్ డైరెక్టర్ మోతి సూచించారు. ఎర్రవల్లి చౌరస్తా, షేక్‌పల్లెలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతల మెనూ గురించి వారి ఆరోగ్యస్థితిపై వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ఎత్తుకు తగ్గ బరువులేని పిల్లల తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో సరుకుల స్టాకును పరిశీలించారు. కార్యక్రమంలో సీడీపీవో సుజాత, సూపర్‌వైజర్ సంధ్య ఉన్నారు.

ముగిసిన పోలీస్ స్పోర్ట్స్ మీట్

వనపర్తి టౌన్, జనవరి 31 : జిల్లా కేంద్రంలోని ఫరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీస్ స్పోర్ట్స్ మీట్ బుధవారం ముగిసింది. మూడు రోజులుగా పోలీసులకు వివిధ పోటీలను నిర్వహించారు. చివరి రోజు ఎస్పీ రక్షితామూర్తి, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి, షుపక్‌తక్రా క్రీడాకారిణి, గోల్డ్ మెడలిస్ట్ నవత ముఖ్య అతిథులుగా హాజరై వాలీబాల్, షటిల్, క్రికెట్, కబడ్డీ, టగ్గఫర్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు

విజేతలు వీరే...

డబుల్ టెన్నిస్ విభాగంలో రామకృష్ణ, రామకృష్ణ ప్రథమ బహుమతి, నాగేశ్వర్ రావు, అలీ ద్వితీయ బహుమతి, వాలీబాల్ విభాగంలో కొత్తకోట సర్కిల్ మొదటి బహుమతి, ఆత్మకూర్ సర్కిల్ ద్వితీయ బహుమతి, క్రికెట్ విభాగంలో అప్పలనాయుడు టీమ్ ప్రథమ బహుమతి, సీఐ మధుసూదన్ ద్వితీయ బహుమతి, కబడ్డీలో కొత్తకోట సర్కిల్ ప్రథమ బహుమతి, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ టీమ్ ద్వితీయ బహుమతి , టగ్గ్‌వార్ (తాడు ఆట) విభాగంలో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ టీమ్ ప్రథమ బహుమతి, డీఎస్పీ టీమ్ ద్వితీయ బహుమతిని గెలిచారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సీఐ మధుసూదన్, ఎస్సైలు అప్పలనాయుడు, శ్రీనివాస్, ఇతర ఎస్సైలు పోలీసులు తదితరులు ఉన్నారు.

రైతుల శ్రేయస్సునకు కృషి చేస్తున్నాం

● కేవీకే శాస్త్రవేత్త భవాని

మదనాపురం, జనవరి 31 : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతుల శ్రేయస్సు కోసం తామంతా పనిచేస్తున్నామని కేవీకే శాస్త్రవేత్త భవాని అన్నారు. కేవీకేలో ఏర్పాటు చేసిన మూడు రోజుల రైతు శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవీకే ఆధ్వర్యంలో దక్షిణ భారత ప్రాంతీయ విస్తరణ విద్యాసంస్థ, నాబార్డు వారితో కలిసి ఏర్పాటు చేసిన శిక్షణలో చివరి రోజు రైతు సంఘానికి ఉద్యానవన పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు పెంపకం గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుంచి హార్టికల్చర్ ప్రొఫెసర్ ఎంవీ రెడ్డి, విస్తరణ విద్యాసంస్థ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ నాయక్ వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త సురేశ్ కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం

పేపర్ బ్యాగులు తయారు చేసిన విద్యార్థినులు

మదనాపురం, జనవరి 31 : సమాజంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అనిత అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం సామాజిక గృహ విజ్ఞాన కళాశాల విద్యార్థులతో గ్రామంలోని యువతకు పేపర్ బ్యాగుల తయారీపై బుధవారం శిక్షణ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థినులు శృతి, మౌలిక, సమీక్ష, అఖిల, సుమ, లాస్య, అనుపమ, సమీన తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఎస్ కాల్వలో కంపచెట్ల తొలగింపు

అలంపూర్, జనవరి 31: ఆర్డీఎస్ డీఈ విజయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు అలంపూర్ చివరి ఆయకట్టు డీ-40 వరకు సాగు నీరందించే ఉద్దేశంతో ఇరిగేషన్ అధికారులు ఆర్డీఎస్ కాల్వలో పెరిగిన కంచెట్లను తొలగించే పనిలో పడ్డారు. అలంపూర్ 1వ సెక్షన్ 133 కి.మీ. డీ-35 నుంచి ఏఈఈ అరవింద ఆధ్వర్యంలో, అలంపూర్ 2వ సెక్షన్ 142 కి.మీ. డీ-42నుంచి ఏఈఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కాల్వ, ఇరువైపులా సర్వీస్ రోడ్లపై కంపచెట్ల తొలగింపు కార్యక్రమం ఇరిగేషన్ లష్కర్ల సహాయంతో చేపట్టారు. రాబోయే వ్యవసాయ సీజన్ వరకు పనులు పూర్తి చేస్తామని ఏఈఈ శ్రీనివాసులుల తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు ప్రభాకర్, స్వాములు, లష్కర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.

NT-319428-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
● జీపీ భవనాల ప్రారంభం

గట్టుకాడిపల్లిలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, జనవరి 31: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకుసాగుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గట్టుకాడిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రూ.15లక్షలతో నిర్మించిన మహిళా సంఘ భవనంతోపాటు రుక్కన్నపల్లి గ్రామ మహిళా సంఘం నూతన భవనం, రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేరుతాయన్నారు. అంతకుముందు గట్టుకాడిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు నివాళి

వనపర్తి టౌన్, జనవరి 31 : ప్రజా యుద్ధనౌక, రచయిత, గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, జేఏసీ నాయకులు రాజారాంప్రకాశ్, పెద్దమందడి ఎంపీటీసీ మధు, కాంగ్రెస్ నాయకులు సతీశ్, చందర్, రాములు, కౌన్సిలర్లు బ్రహ్మం, జయసుధ, నారాయణ, కృష్ణబాబు, వాల్యానాయక్, తిరుపతయ్య, వీణాచారి, వెంకటయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో 99మందికి స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలు

వనపర్తి, జనవరి 31 : జిల్లా నుంచి 99మందికి స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు రావడం గర్వించదగినదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి జిల్లా వైద్యారోగ్యశాఖ అధ్వర్యంలో ప్రత్యేక బస్సులో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడానికి అభ్యర్థులను తీసుకెళ్లడానికి ఏర్పాటు చేసిన బస్సులను డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్‌తో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం చేతుల మీదుగా నియమాక పత్రాలు అందుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, ఏవో డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు వైద్యారోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనిషి అనుకుంటే ఏదైనా సాధించొచ్చు

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 31 : జీవితంలో మనిషి అనుకుంటే సాధించలేనిది అంటూ ఏదీలేదని కలెక్టర్ సంతోష్ అన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నర్సింగ్ ఫలితాల్లో జోగుళాంబ గద్వాల జిల్లా నుంచి 107మంది స్టాఫ్ నర్సులు ఎంపిక కావడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంపికైన వారికి బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేస్తున్న సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాఫ్ నర్సులు బయలు దేరే మూడు బస్సును కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుబట్టి చదవడంతో వారు కొలువులు సాధించారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా వైద్యాధికారి శశికళ పాల్గొన్నారు.

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్

బకాయి పన్నులను వందశాతం వసూలు చేయాలి

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి,జనవరి 31 : మున్సిపాలిటీలోని పెండింగ్‌లో ఉన్న ట్యాక్స్‌లను వందశాతం వసూలు చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మున్సిపల్ అధికారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో నీటి సరఫరా నిత్యం జరగాలని, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. అలాగే పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఉన్న హోర్డింగ్‌లను తొలిగించాలని ఆదేశించారు. అలాగే వనపర్తిలో జంతు సంరక్షణ కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ లే అవుట్లకు సంబంధించి అన్ని రకాల దస్త్రాలను అందజేయాలని ఆదేశించారు. స్వీపింగ్ మెషిన్ కొనుగోలు, రిపేర్‌కు సంబంధించిన అన్ని వివరాలు వెంటనే అందజేయాలని ఆదేశించారు. అంతేకాకుండా చౌరస్తాలో ట్యాక్సీ స్టాండ్స్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డి, డీఈలు, ఏఈలు, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

హుండీ ఆదాయం రూ.18లక్షలు

అలంపూర్, జనవరి 31: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.18,79,488ల ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్య నాయుడు, ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆలయంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు, భక్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఖిల్లాఘణపురం, జనవరి 31 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో పదో తరగతి తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు వార్షిక పరీక్షలపై మోటివేషన్ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందు విద్యార్థులు ఆందోళన చెందకుండా అవగాహనతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను అర్థం చేసుకొని సరైన సమాధానాలను రాయాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, ట్యూటర్, విద్యార్థులు ఉన్నారు.

జనరిక్ మందులపై అవగాహన

వనపర్తి,జనవరి 31: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, ఎంసీహెచ్‌లోని రోగులకు జనరిక్ మందులపై రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జీవనశైలి, మన ఆహారపు అలవాట్ల మార్పులతో మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్, క్యాన్సర్ లాంటి ఎన్నో వ్యాధులకు గురువుతున్నామన్నారు. వైద్యులు రాసే మందులు బయటి మెడికల్ దుకాణాలో కన్నా చాలా తక్కువ ధరకే జనరిక్ మందులు దొరుకుతాయని తెలిపారు. రోగులకు నాణ్యమైన మందులు అతి తక్కువ ధరకే అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా జనరిక్ మెడికల్ స్టోర్స్ ద్వారా మందులను విక్రయిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ, వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా, కో ఆర్డినేటర్ రాజేంద్రకుమార్, ఎండీ పాషా తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి సీఐ బాధ్యతల స్వీకరణ

ఎస్పీని కలిసిన సీఐ నాగభూషణ్‌రావు

వనపర్తి టౌన్, జనవరి 31 : సాధారణ బదిలీలో భాగంగా వనపర్తి సీఐగా నాగభూషణ్‌రావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. వనపర్తి సీఐగా విధులు నిర్వహిస్తున్న మహేశ్వర్‌రావు హైదరాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో దేవరకొండ నుంచి నాగభూషణ్‌రావు వచ్చారు. బుధవారం మర్యాదపూర్వకంగా ఎస్పీ రక్షితామూర్తిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కొత్తకోట సీఐగా రత్నం

కొత్తకోట, జనవరి 31: కొత్తకోట సీఐగా కే.రత్నం బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన సీఐ శ్రీనివాస్‌రెడ్డి బదిలీ కావడంతో ఆత్మకూర్ సీఐగా పనిచేస్తున్న రత్నం బాధ్యతలను స్వీకరించారు.

అలంపూర్ ఎస్సైగా నాగరాజు

అలంపూర్, జనవరి 31: అలంపూర్ ఎస్సైగా నాగరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో పనిచేస్తూ ఇక్కడికి రాగా.. ఇక్కడ విధులు పని చేస్తున్న రమేశ్ గద్వాల జిల్లాకేంద్రానికి బదిలీపై వెళ్లారు.

కూలీలకు విముక్తి

● జిల్లా కార్మిక శాఖ అధికారి వేణుగోపాల్

వనపర్తి, జనవరి 31: జిల్లాలో వెట్టి చాకిరి కూలీలుగా పనిచేస్తున్న 12 మందికి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశాలతో విముక్తి కలిగించినట్లు జిల్లా కార్మిక శాఖ అధికారి వేణుగోపాల్ తెలిపారు. బుధవారం పట్టణ శివారులోని మెట్టుపల్లిలో ఆర్‌జీవీ ఇటుక బట్టీ కేంద్రంలో ఇబ్బందికర పరిస్థితుల్లో పనిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి రావడంతో వెంటనే వారిని రెస్క్యూ చేసి వారికి విముక్తి కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. రెస్క్యూ టీం ఆపరేషన్ అధికారులు 12మంది కూలీలను వారు చెప్పిన వివరాల ప్రకారం వెట్టిచాకిరిగా గుర్తించి విముక్తి కల్పించారు. ఇటుక బట్టీ యజమాని సురేశ్ వారిని తక్కువ జీతానికి ఎక్కువ పనిచేయిస్తూ వేధిస్తున్నట్లు కూలీలు తెలిపారు. కార్మిక శాఖ అధికారులు బాండెట్ లేబర్ చట్టం కింద సురేశ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రెస్క్యూ బృందంలో తాసీల్దార్ యాదగిరి, ఎస్సై అంజాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న అధికారులు

మున్సిపాలిటీ సాధారణ సమావేశం

వడ్డేపల్లి, జనవరి 31: వడ్డేపల్లి మున్సిపాలిటీలో బుధవారం చైర్‌పర్సన్ కరుణ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపాలిటీలోని సమస్యలు, చేయాల్సిన ఖర్చుల గురించి, పెండింగ్ బిల్లుల గురించి చర్చించారు. ఆటోల టైర్ల కొనుగోలుకు రూ.30వేలు, మైకుల కొనుగోలుకు రూ.28వేలు, ర్యాకుల కోసం రూ.35వేలు, తాగునీటి సరఫరా సామగ్రికోసం రూ.లక్ష, బోరుమోటర్ల రిపేరుకు రూ.లక్ష, పైప్‌లైన్ లీకేజీ రిపేర్లకు లక్ష, రిక్షాలు, బీరువాలు, కుర్చీలు ఇతర సామగ్రిని విక్రయించేందుకు కౌన్సిల్ ఆమోదానికి సభలో చదివి వినిపించారు. మున్సిపల్ కమిషనర్ వేతనం బిల్లు చేసే విషయంలో అందరికి తెలిపి నిర్ణయాలు తీసుకోవాలని ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదని వైస్ చైర్మన్ సుజాత, కౌన్సిలర్లు ధనలక్ష్మి, దేవమ్మ, లలితమ్మ, ఆంజనేయులు తదితరులు చైర్‌పర్సన్ కరుణను ప్రశ్నించారు. కలెక్టర్ ఆర్డర్ ప్రకారం నిబంధనలకు లోపడే నిర్ణయం తీసుకున్నానని ఆమె చెప్పారు. దీంతో కొంతమంది కౌన్సిలర్లు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, మేనేజర్, ఏఈ, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

ఉండవెల్లి, జనవరి 31: బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై బాలరాజు కథనం ప్రకారం.. ఏపీలోని నంద్యాల జిల్లా మడ్లంకు చెందిన శివకుమార్(28) భార్య నాగేశ్వరి తల్లిగారి ఊరైన మానవపాడు మండలం పల్లెపాడుకు బైక్‌పై వస్తున్నాడు. ఉండవెల్లి మండలం 44వ జాతీయ రహదారి కంచుపాడు శివారులోకి రాగానే బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. భార్య నాగేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రోత్సాహం ఉంటే ఉన్నత ఉద్యోగాలు సాధించొచ్చు

వనపర్తి టౌన్, జనవరి 31 : ప్రోత్సాహం ఉంటే పేదరికం అడ్డుకాదని ఎలాంటి ఉద్యోగాలైన సాధించొచ్చని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూపు-1 ప్రిలిమ్స్ శిక్షణ పొందిన విద్యార్థిని స్ఫూర్తి స్టేనోగ్రాఫ్ గ్రేడ్-3 ఉద్యోగం సాధించడంతో బుధవారం ఆయన విద్యార్థిని సన్మానించి అభినందించి మాట్లాడారు. పేద విద్యార్థులు జీవితంలో స్థిరపడాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ అధికారి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా ఇంటర్ ప్రాక్టికల్స్

గద్వాలటౌన్, జనవరి 31 : జిల్లాలో ఇంటర్మీడియల్ కళాశాలలో నిర్వహించనున్న ప్రాక్టికల్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 33సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 6,313మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. అన్ని సెంటర్లలో మౌలిక సదుపాయాలు తప్పనిసరి కల్పించాలన్నారు. సమావేశంలో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రమేశ్ లింగం, సృజన, వీరన్న, కృష్ణ, పద్మావతి పాల్గొన్నారు.

అయిజలోని కేంద్రాల్లో..

అయిజ, జనవరి 31: పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాములు తెలిపారు. ఉదయం 9 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5గంటలవరకు మూడు విడుతల్లో ప్రాక్టికల్స్ నిర్వహిస్తుంచనున్నారు. మొదటి విడుత (1-6) వరకు అరోరా, సాయితేజ ఒకేషనల్ రెండో విడుత (6-10) వరకు హరిహర జూనియర్, మూడో విడుత (11-15) వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్స్‌కు హాజరుకానున్నారు. ప్రాక్టికల్స్‌కు ఆయా కళాశాలల్లోని సైన్స్ గ్రూప్ విద్యార్థులు విధిగా హాజరయ్యేలా ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసిందని ఆయా కళాశాలలకు సీఎస్, డీవోలను నోడల్ అధికారి హృదయరాజు నియమించారని పేర్కొన్నారు.

తరగతి భవనం ప్రారంభం

ధరూరు, జనవరి 31 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ స్థాయిలో నాణ్యమైన విద్యకు పునాదులు పడ్డాయని వైస్ ఎంపీపీ పచ్చర్ల సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో నూతన పాఠశాల తరగతి భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిషు విద్య, మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా మౌలిక సౌకర్యాల అభివృద్ధి, ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందజేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరశురాముడు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తిమ్మన్న, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

నూతన జీపీ భవనం ప్రారంభం

పాన్‌గల్, జనవరి 31 : మండలంలోని కేతేపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అనిత, ఎంపీటీసీ శ్యామల ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి సర్పంచ్ అనిత, ఉపసర్పంచ్ శంకరమ్మ, వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిత, విండో డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, బీరయ్య, మాజీ సర్పంచులు చెన్నయ్య, కళావతి, ఊశన్న, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతురెడ్డి, శ్రీనివాస్ నాయుడు, విష్ణు, వెంకటస్వామి, డబ్బా వెంకటయ్య,ఎర్ర కురుమయ్య పాల్గొన్నారు.

నడిగడ్డ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ

అయిజ, జనవరి 31: నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం (ఎన్టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నడిగడ్డ టాలెంట్ టెస్ట్‌లో అయిజ మండలానికి చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. ఉత్తనూర్ జెడ్పీహెచ్ఎస్ స్పందన, మేడికొండ జెడ్పీహెచ్ఎస్ పద్మలత మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా జీహెచ్ఎం వెంకటరంగయ్య మెమెంటోలు అందజేశార